క్లుప్తంగా

నేడు ప్రమాణ స్వీకారం

రాజాపూర్: బాలానగర్, రాజాపూర్ ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఆదివారం బాలానగర్‌లో కాంగ్రెస్ నాయకులు శంకర్, తిరుపతి మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి రెండు మండలాలకు చెందిన వారిని సమానంగా డైరెక్టర్లుగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుమ్మల్ల అశ్విని‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా జవ్వాజి శేఖర్‌గౌడ్ డైరెక్టర్లుగా నాగిరెడ్డి, రమణ, శ్రీనునాయక్, పంచాక్షరి, సత్యనారాయణ, భాస్కర్, సత్యనారాయణరెడ్డి, యాదయ్య, రోజ, వహీద్‌లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నట్లు వారు తెలిపారు.

నాసా కిట్లు పంపిణీ

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): స్థానిక బీఎస్‌ఎన్‌ఎల్ భవనంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు నాసా క్విజ్ పోటీలు ఆదివారం నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కిట్లను పంపిణీ చేసినట్లు పాఠశాల ఏజీఎం భాస్కర్‌రెడ్డి తెలిపారు. నాసాపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తే అమెరికాలోని నాసాకు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. అకాడమిక్ కోఆర్డినేటర్ రఘుబాబు, ప్రిన్సిపాల్ శ్రీధర్, అకాడమిక్ డీన్ మహేష్, సీ బ్యాచ్ ఇన్‌చార్జి నౌషీన్, నాసా ఇన్‌చార్జి షాహీన్ పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జికి సన్మానం



నవాబుపేట: మండల విద్యాశాఖ అధికారి నాగ్యానాయక్ కూతురు తేజస్విని జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం మండల పీఆర్‌టీయూ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. మండల నాయకులు యాదయ్య, విజయ్‌కుమార్, సదాశివుడు, కృష్ణయ్య, ఓంప్రకాష్ , అమర్‌నాథ్ తదితరులున్నారు.

ఆవు వితరణ



దేవరకద్ర: మండల కేంద్రంలోని ఈశ్వర వీరప్పయ్యస్వామి దేవాలయానికి ఆదివారం ఆవును అందజేశారు. చౌదర్‌పల్లి రాములు అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో వచ్చి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆవును అందజేశారు. పూజారి నాగభూషణం స్వామి ఆవును గోశాలకు తరలించారు.

దేవాలయానికి విరాళం..

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల మండలంలోని పేరూర్ గ్రామ శివారులోని శ్రీఅడవి ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ వార్షిక సమావేశం ఆదివారం నిర్వహించారు. దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చిలుక ఆంజనేయులు ఆలయ అభివృద్ధి కోసం రూ.10వేలు విరాళంగా అందజేశారు. శ్రీనివాసులు, రాంచందర్, కృష్ణయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, సత్యనారయణ, యాదవ్ పాల్గొన్నారు.

ప్రతిభ పరీక్షలు



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఐదు నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. రామేశ్వరమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఆర్‌ఈఎస్) ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పరీక్షలకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సుమారు 3,500మంది హాజరయ్యారు. ఆర్‌ఈఎస్ వ్యవస్థాపకుడు మంకాల శ్రీనివాసులు, సభ్యులు పద్మజ, వెంకటేశ్వర్లు, ప్రతిభ, పరమేష్, సృజన్, నితిన్, శ్రావ్య, పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంతలో ఉచిత భోజనం

నవాబుపేట: సంతకు వచ్చే వారికి ప్రతి ఆదివారం ఉచిత భోజనం అందిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహచారి అమావాస్య సందర్భంగా ప్రత్యేక భోజనం అందించారు. దీంతో ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యాపార సంఘం అధ్యక్షుడు సుధాకర్‌చారి, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు శేఖరాచారి, మండల అధ్యక్షుడు వెంకటయ్యచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రొద్దుటూరి నర్సింహులు, నవాబుపేట డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు అంజయ్య, నిరంజన్, కేశవులు, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపైనే సంత.. ప్రజలకు చింత



నవాబుపేటలో రోడ్డుపైనే నిర్వహిస్తున్న సంత

- దాదాపు 6గంటల పాటు రోడ్లు బంద్
- మూడు కిలోమీటర్ల పొడవున సంత
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- సంతలో కరువైన కనీస సౌకర్యాలు

నవాబుపేట: ఆదివారం వచ్చిందంటే చాలు ఆ ప్రాంతమంతా సందడే సందడిగా నెలకొంటుంది. రోడ్డు మీద ఎటుచూసినా దుకాణాలే దర్శనమిస్తాయి. మండల కేంద్రం నుంచి వెళ్లే దారులన్నీ ఆరు గంటల పాటు అప్రకటిత బంద్ ప్రకటిస్తాయి. అటుగా వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు. ఇంతకీ ఎందుకింత సందడి అంటే ఆదివారం నవాబుపేట సంత ఉంటుంది. వేలాది మంది జనం.. కనీసం నడవటానికి సరిగ్గా రానంతగా దాదాపుగా 3 కిలోమీటర్ల పొడవులో సంత నిర్వహిస్తారు. సంత దాటి అవతలి గ్రామాలకు వెళ్లాలంటే ఆదివారం సాయంత్రం 6గంటల వరకు వేచి ఉండాల్సిందే. దాదాపు మూడు నుంచి నాలుగు వేల మంది దాకా ఈ సంతకు వస్తుంటారు. మండల కేంద్రం చుట్టూ చాలా పల్లెలు ఉండటం అలాగే చుట్టుపక్కల గ్రామాలతో పోలిస్తే పెద్దసంత కావటంతో అన్నిరకాల వస్తువులు ఇక్కడ లభిస్తాయి. ఇక్కడికి వచ్చే వారికి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు ఎక్కువగా ఈసంతకు వస్తుంటారు. కనీసం మూత్రశాలలు లేకపోవడంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే తాగునీటి వసతి కూడా లేదు. అధికారులు స్పందించి మూత్రశాలలు నిర్మించాలని, అలాగే తాగునీటి సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డు సమస్య

సంత దాదాపు మూడు కిలోమీటర్లకు పైగా ఉంటుంది. అటువైపు ఉన్న లోకిరేవు, లింగంపల్లి, రేకులచౌడాపూర్, కాకర్‌జాల్ తండాలకు దారి మూసుకుపోతుంది. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 6 గంటల దాకా ఈదారి కనీసం నడవటానికి సైతం వీలు ఉండదు. దీంతో ఆ గ్రామాలకు వెళ్ళాలనుకునేవారు తమ వాహనాలతో సాయంత్రం 6గంటల దాకా అక్కడే వేచి ఉండాల్సిందే. సంత జరిగే రోడ్డుకు అనుకుని ఉన్న మహబూబ్‌నగర్ రోడ్డు ఆదివారం వస్తే జిల్లా కేంద్రంలో మాదిరిగా ట్రాఫిక్ స్తంభించిపోతోంది.



కిలోమీటర్ల దూరం కనిపిస్తున్న నవాబుపేట సంత



సంతకు వచ్చిన జనంతో స్తంభించిన ట్రాఫిక్

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మహబూబ్‌నగర్: చౌదర్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు



మహబూబ్‌నగర్: భక్త ఆంజనేయస్వామి ఆలయంలో భజన చేస్తున్న భక్తులు

మహబూబ్‌నగర్ రూరల్: కార్తీకమాసం ముగింపు, అమావాస్యను పురస్కరించుకుని మున్సిపాలిటీలోని 16వ వార్డు భక్త ఆంజనేయస్వామి ఆలయంలో అఖండ భజన ఘనంగా నిర్వహించారు. మహబూబ్‌నగర్ మండలంలోని చౌదర్‌పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

భక్తుల సందడి..

నవాబుపేట: మండలంలోని మైసమ్మ దేవాలయం చెంత భక్తుల సందడి నెలకొంది. ఆదివారం సెలవు దినం పైగా అమావాస్య కావటంతో జనం ఎక్కువగా వచ్చారు. ఆలయం భక్తులతో నిండిపోయింది. భక్తులు మైసమ్మ దేవతకు బోనాలు, మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు చెట్లనీడన సేదతీరారు.

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కోయిల్‌కొండ ఎక్స్‌రోడ్డులోని సరస్వతీదేవి ఆలయంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ ధర్మకర్త నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: మండలంలోని ప్రముఖ ఆలయాల్లో కార్తీక మాసోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. అమావాస్య పురస్కరించుకుని మీనాంబరం పరుష వేదీశ్వర ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలతోపాటు కార్తీక దీపాలు వెలిగించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. బాదేపల్లి మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి, ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి తల్లితోపాటు భక్తులు పెద్దసంఖ్యలో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ దేవాలయంలోనూ దీపాలు వెలిగించి అమ్మవారికి పూజలు చేశారు. బాదేపల్లి పెద్దగుట్ట వద్ద ఉన్న వీరభద్రస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

- దేవునిగుట్టతండా సమీపంలో ఉన్న శ్రీగిరిక్షేత్రం అష్టలక్ష్మి ఆలయంలో చండీహోమం నిర్వహించారు. లోకకళ్యాణార్థం ఆచార్య కృష్ణస్వామి నేతృత్వంలో అమ్మవారికి పూజలు చేసి హోమం జరిపించి అన్నదానం చేశారు.



జడ్చర్ల: ఎల్లమ్మ దేవాలయంలో..



మహబూబ్‌నగర్: సరస్వతీదేవి ఆలయంలో ..

సింహగర్జనకు తరలిన నాయకులు

మిడ్జిల్: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన మాలల సింహగర్జనకు మాల మహానాడు నాయకులు తరలివెళ్లారు. ముందుగా అన్ని గ్రామాల నుంచి వారు మండల కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి హైదరాబాద్‌కు బయలుదేరారు. కార్యక్రమంలో నాయకులు బంగారు. మధు, వెంకటయ్య, నందం, రామ్ తదితరులు ఉన్నారు.

మాలల చలో హైదరాబాద్

హన్వాడ: హైదరాబాద్‌లో జరుగుతున్న మాలల సింహగర్జన కార్యక్రమానికి మండలంలోని మాలలు ఆదివారం హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఆసంఘం నాయకులు బాలకిష్టయ్య, అంజి, అరేందర్, నర్సింలు, శంకర్, రాములు, భీమయ్య తదితరులు ఉన్నారు.



సింహగర్జనకు తరలివెళ్తున్న మాల మహానాడు నాయకులు



హన్వాడ: హైదరాబాద్ తరలివెళ్తున్న ..

వ్యాసరచన పోటీలు విజయవంతం



జడ్చర్ల: వ్యాసరచన పోటీలు ప్రారంభిస్తున్న ఎంఈఓ మంజులాదేవి

జడ్చర్ల టౌన్: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు విజయవంతం అయ్యాయి. ఈ పోటీలను ఎంఈఓ మంజులాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల విజేతలను జిల్లా, రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు. పునరుత్పాదక శక్తి అన్న అంశంపై నిర్వహించిన పోటీల్లో మండలంలోని 13 జెడ్పీహైస్కూళ్ల నుంచి 40మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉపన్యాస పోటీల్లో హేమంత్, సన, హష్మహరేర వ్యాసరచనపోటీల్లో తులసీవర్ధన్, ఆరాధ్య, శ్రావన్‌కుమార్ విజేతలుగా నిలిచారు. కార్యక్రమ కన్వీనర్‌గా అలీం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, భాస్కర్, కృష్ణ, వెంకటయ్య పర్యవేక్షించారు.

మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం

రాజాపూర్: విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఈఓ సుధాకర్ అన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ఉప న్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. మండల స్థాయిలో విజయం సాధించినవారిని జిల్లాస్థాయి పోటీలకు పంపుతామన్నారు. ఉపాధ్యాయులు హనుమప్ప, సరళ, సరోజ, భాగ్యలక్ష్మి, సతీష్ పాల్గొన్నారు.

దేవరకద్ర: విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియంలో ఈ పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. వ్యాసరచన పోటీల్లో తెలుగు మీడియంలో గౌతమి మొదటి, కార్తీక్‌తేజ ద్వితీయ బహుమతి, ఇంగ్లీషు మీడీయంలో ప్రకృతి, నేహ తబ్‌సమ్ ఉర్దూ మీడియంలో మొదటి బహుమతులను సాధించారు. ఉపన్యాస పోటీల్లో భువనేశ్వరి మొదటి, సుమయబేగం ఉర్దూమీడియం ద్వితీయ, అభిజ్ఞాన్ తృతీయ బహుమతి సాధించారు. వారికి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ బలరాం బహుమతులను అందజేశారు.

నవాబుపేట: పునరుత్పాదక శక్తి వనరులు అనే అంశంపై ఆదివారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో 12 జెడ్పీ పాఠశాలలకు చెందిన 100మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చినట్లు ఎంఈఓ నాగ్యానాయక్ తెలిపారు. మొదటి బహుమతి ఇప్పటూర్ జెడ్పీ పాఠశాల విద్యార్థిని ఆనంది, ద్వితీయ బహుమతి పల్లవి, బాలరామకృష్ణ, యాగేశ్, సంధ్య, సింధు విజేతలుగా నిలబడ్డారు.

అడ్డాకుల: అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో అడ్డాకులలో తెలుగు మీడియంలో శిరీష, చంద్రకళ, జ్ఞానేశ్వర్, ఇంగ్లీష్ మీడియంలో ఫౌజియా, అఫ్రీన్, మూసాపేటలో హరికృష్ణ, నహీంబేగం, అర్చన, ఉపన్యాస పోటీల్లో ఇంగ్లీష్ మీడియం విభాగంలో అడ్డాకులలో ఫౌజియా, బింధు, తెలుగు మీడియంలో చంద్రకళ, కవిత, మూసాపేటలో ధనుష్, తేజశ్రీ, సుబ్బలక్ష్మి విజేతలుగా నిలిచారని ఎంఈఓలు కురుమూర్తి, రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు.



దేవరకద్రలో..



రాజాపూర్‌లో..

శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేద్దాం

- రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ శివకుమార్



హైస్కూల్‌లో సమావేశమైన పూర్వ విద్యార్థులు

జడ్చర్ల టౌన్: సమిష్టి కృషితో బాదేపల్లి జెడ్పీ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేద్దామని రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1925లో ప్రారంభమైన హైస్కూల్ వచ్చే ఏడాది 100 ఏళ్లు అవుతున్న సందర్భంగా పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిద్దామన్నారు. అందుకు పూర్వ విద్యార్థులందరి సహకారం తీసుకుందామన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితోపాటు అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్‌ఆర్‌ఐలు, వ్యాపారవేత్తల సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుందామని పూర్వ విద్యార్థులు పెద్ది పెంటయ్య, కాట్రపల్లి లక్ష్మయ్య, ఎడ్ల సుదర్శన్‌గౌడ్, అమరవాది విశ్వనాథం, ఈ.జగదీశ్వర్, ఇంజనీర్ నర్సింహులు అభిప్రాయపడ్డారు. ఉత్సవాలను వచ్చే ఏడాది నవంబర్ మాసంలో నిర్వహిస్తే బాగుంటుందన్నారు. ముందుగా కో ఆర్డినేషన్ కమిటీని నియమించుకోవాలని నిర్ణయించారు.

సమావేశానికి పూర్వ విద్యార్థులు రావాలి

ఈనెల 14న శనివారం ఉదయం 10గంటలకు హైస్కూల్‌లో నిర్వహించే సమావేశానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో రావాలని పూర్వ విద్యార్థులు వి.కృష్ణ, రమణాచార్యులు, ఇబ్రహీం, గోపాల్, ఆనంద్, కిట్టు, వెంకటేశ్‌లు పిలుపునిచ్చారు. చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. దానిని సద్వినియోగం చేసుకుందామని వారు కోరారు.

మనిషి ఉన్నతికి మూలాధారం భగవద్గీత



విద్యార్థులతో వీహెచ్‌పీ ప్రతినిధులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ప్రతి మనిషి ఉన్నతస్థితికి మూలాధారం భగవద్గీత గ్రంథమని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజ్ఞ హైస్కూల్‌లో ఆదివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లాస్థాయి భగవద్గీత శ్లోకకంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీతను నిత్యపారాయణం చేయాలన్నారు. విద్యార్థుల్లో భక్తి భావం పెంపొందించేలా, భగవద్గీతపై అవగాహన కోసం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఈపోటీలు నిర్వహించినట్లు తెలిపారు. మండలస్థాయిలో గెలుపొందిన వారికి జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. శిశుస్థాయిలో ధన్యరెడ్డి (మద్దూరు), హర్షవర్ధన్‌రెడ్డి (మక్తల్), సృజన (దేవరకద్ర) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో, ప్రాథమికస్థాయిలో కుమార్ (దేవరకద్ర), దీప్తి (పాలమూరు), రేవంత్‌రెడ్డి (దేవరకద్ర) ప్రథమ, ద్వితీయ, తృతీయ, మాధ్యమికస్థాయిలో సాయి శ్రావణి (దేవరకద్ర), సాయి వర్షిని (పాలమూరు), స్నిగ్ధరెడ్డి (దేవరకద్ర) ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఉన్నతస్థాయిలో పి.వరలక్ష్మి (పాలమూరు), మల్లేష్ (మక్తల్), శ్రీలక్ష్మి (దేవరకద్ర), కళాశాలస్థాయిలో హరికుమార్ (మక్తల్), నందిని (కోస్గి), తరుణ్ (కోస్గి) ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచి బహుమతులు పొందారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన వారు ఈనెల 8న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రతినిధులు తెలిపారు. వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి నలిగేశి లక్ష్మినారాయణ, బుట్ట శ్రీనివాస్, జిల్లా కోశాధికారి శ్రీధర్‌బాబు, విభాగ్‌ప్రముఖ్ రాచాల జనార్దన్, రామకృష్ణశర్మ, హన్మంతు, విగ్నేష్, స్వర్ణకుమారి, వెంకట్‌రెడ్డి, సుధాకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాగర్జన కరపత్రాల విడుదల



హన్వాడ: కరపత్రాన్ని విడుదల చేస్తున్న దండోరా నాయకులు

దేవరకద్ర: మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం భవనం వద్ద ఆదివారం మాదిగల మహాగర్జన కరపత్రాలను విడుదల చేశారు. జనవరి 19న హైదరాబాద్‌లో జరిగే మాదిగ మహాగర్జన సభను విజయవంతం చేయడానికి గ్రామాలవారీగా కరపత్రాలు పంపిణీ చేసి మాదిగలను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొబ్బలి అంజనేయులు, ఎంఈఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు చిన్న నర్సింలు, మండల అధ్యక్షుడు ఎల్లస్వామి, ప్రధాన కార్యదర్శి హన్మంతు, యువజన సంఘం అధ్యక్షులు రాజు, శ్రీను, ప్రసాద్ జి.రాజు, మొగులయ్య పాల్గొన్నారు.

మహాగర్జనను విజయవంతం చేయాలి

హన్వాడ: హైదరాబాద్‌లో జనవరి 19న నిర్వహించనున్న మాదిగ మహాగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దండోరా నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం వారు ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. వీరికి బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మయ్య, బీజేపి నాయకుడు బాలయ్య, మద్దతు పలికారు. దండోరా నాయకులు అంజమ్మ, యాదయ్య, బాకిష్టయ్య, గంగన్న, కిరణ్, వెంకటేష్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సదర్ ఉత్సవం



ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు

నవాబుపేట: మండల కేంద్రంలో యాదవ సంఘం నాయకులు మల్లేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం సదర్ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దున్నపోతుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, అంబదాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



వెన్నాచేడ్‌లో కంటి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

గండేడ్: మండలంలోని వెన్నాచేడ్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా దాదాపు 100మందికి పైగా చికిత్సలు చేయగా వారిలో 40మందికి కంటి ఆపరేషన్‌కు రెఫర్ చేసినట్లు ఆసేవాసమితి కార్యదర్శి శివమల్లప్ప, చైర్మన్ నారాయణరెడ్డి తెలిపారు. సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా ఆపరేషన్‌తోపాటు మెరుగైన వైద్యం పొందాలని వారు సూచించారు. కార్యక్రమంలో రాములు, బుగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బాలికల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపిక



ఎంపికైన కబడ్డీ జట్టుతో పీఈటీలు

మరికల్: స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం జిల్లా బాలికల సీనియర్ జట్టు ఎంపికచేసినట్లు కబడ్డీ సెలక్షన్స్ కార్యదర్శి బాల్‌రాజ్ తెలిపారు. డిసెంబర్ 7నుంచి 10 వరకు హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

పోలీస్ కిష్టయ్య ఆశయాలను కొనసాగిద్దాం

- పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణముదిరాజ్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన పోలీస్ కిష్టయ్య ఆశయాలను కొనసాగిద్దామని పండుగ సాయన్న సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు కృష్ణముదిరాజ్ అని అన్నారు. పోలీస్ కిష్టయ్య 15వ వర్ధంతి సందర్భంగా ఆదివారం తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మలి దశ తెలంగాణ పోరాటంలో తన సర్వీస్ తుపాకీతో ఆత్మహత్య చేసుకున్న తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య అని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర కల సాకారం అయిందన్నారు. కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజ్‌లను రాజకీయంగా అణిచివేస్తున్నారన్నారు. ముదిరాజ్‌ల జనాభా దమాషా ప్రకారం రాజకీయాల్లో తమకు వాటా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుడు మైత్రియాదయ్య, రజక సంఘం నాయకుడు శివన్న, ముదిరాజ్ సంఘం నాయకులు రామకృష్ణ, , చెన్నయ్య, పరమేశ్, నర్సింహ్మ, కుమార్, గోరేమియా పాల్గొన్నారు.